సాక్షి
తూర్పుగోదావరి

శనివారం । 11 । అక్టోబర్ । 2025



రూ.50 వేల విరాళం

అన్నవరం: సత్యదేవుని నిత్యాన్నదాన పథకానికి కాజా రమేష్ కుమార్ (బెంగళూరు) శుక్రవారం రూ.50 వేలు విరాళం సమర్పించారు.



అదివో.. అల్లదివో..

కోనసీమ తిరుమల క్షేత్రంగా పేరొందిన వాడపల్లిలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుని బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి.

8లో

కడలిలోకి 4.21 లక్షల క్యూసెక్కులు



ధవళేశ్వరం: కాటన్ బ్యారేజీ నుంచి శుక్రవారం 4,21,767 క్యూసెక్కుల గోదావరి మిగులు జలాలను సముద్రంలోకి విడిచిపెట్టారు. తూర్పు డెల్టాకు 4,400, మధ్య డెల్టాకు 2,300, పశ్చిమ డెల్టాకు 5 వేల క్యూసెక్కుల చొప్పున వదిలారు. బ్యారేజీ వద్ద 10.20, భద్రాచలం వద్ద 26 అడుగులుగా నీటిమట్టాలు నమోదయ్యాయి.

న్యూస్‌రీల్

పెన్షన్ వేలిడేషన్ చట్టం రద్దు చేయాలి



ధర్నా చేస్తున్న కేంద్ర ప్రభుత్వ పెన్షనర్లు

రాజమహేంద్రవరం సిటీ: పెన్షన్ వేలిడేషన్ చట్టాన్ని తక్షణం రద్దు చేయాలని, వెంటనే 8వ కేంద్ర పే కమిషన్ ఏర్పాటు చేయాలని ఫోరం ఆఫ్ సివిల్ పెన్షనర్స్ అసోసియేషన్స్ ఛైర్మన్ డి.తిరుపతిరావు డిమాండ్ చేశారు. రాజమహేంద్రవరం సంచార భవన్ ఎదుట పెన్షనర్లు శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఆల్ సెంట్రల్ గవర్నమెంట్ పెన్షనర్స్ ఆధ్వర్యాన నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు పెన్షనర్లు పాల్గొని పెన్షన్ వేలిడేషన్ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో కన్వీనర్లు కె.భాస్కరరావు, కేవీఎస్ రాజు, పోస్టల్, టెలికమ్యూనికేషన్స్ (బీఎస్ఎన్ఎల్) పెన్షనర్లు పాల్గొన్నారు.

ఎలక్ట్రానిక్స్ ఎగ్జిబిషన్ ప్రారంభం

సీటీఆర్ఐ (రాజమహేంద్రవరం): స్థానిక ధర్మంచర కమ్యూనిటీ హాలులో జిల్లా స్థాయి ఎలక్ట్రానిక్స్ ఎగ్జిబిషన్‌ను జాయింట్ కలెక్టర్ వై.మేఘ స్వరూప్, వాణిజ్య పన్నుల శాఖ జాయింట్ కమిషనర్ (సేల్స్ ట్యాక్స్) ఎం.సుధాకరరావు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ, జీఎస్టీ తగ్గింపుతో టీవీ, ఏసీ, మిక్సీ, వాషింగ్ మెషీన్ల వంటి గృహోపకరణాల ధరలు రూ.5 వేల నుంచి రూ.15 వేల వరకూ తగ్గాయని తెలిపారు. సుధాకరరావు మాట్లాడుతూ, తగ్గిన జీఎస్టీ ఫలాలు వినియోగదారులకు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో వాణిజ్య పన్నుల శాఖ అసిస్టెంట్ కమిషనర్ టీవీ నాగేశ్వరరావు, జీఎస్టీ అధికారి హుస్సేన్ షరీఫ్, డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ కె.సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీ.. కూటమి ఉరి!

- జిల్లాలో 40 ఎన్టీఆర్ వైద్య సేవ నెట్‌వర్క్ ఆస్పత్రులు
- రూ.150 కోట్లకు పైగా బకాయి పెట్టిన సర్కారు
- వెంటనే చెల్లించాలని ఆస్పత్రుల డిమాండ్
- స్పందించని ప్రభుత్వం
- నిలిచిన ఎన్టీఆర్ వైద్య సేవలు

సాక్షి, రాజమహేంద్రవరం: నిరుపేదల ప్రాణ సంజీవని.. ఆరోగ్యశ్రీకి కూటమి సర్కారు ఉరి బిగిస్తున్నట్టే కనిపిస్తోంది. రెండు దశాబ్దాలుగా పేదలకు అధునాతన, కార్పొరేట్ వైద్యాన్ని ఉచితంగా అందిస్తున్న ఆరోగ్యశ్రీ (ప్రస్తుతం ఎన్టీఆర్ వైద్య సేవ) సేవలు ప్రభుత్వ నిర్లక్ష్యంతో నిలిచిపోయాయి. పేదలకు ఉచితంగా అందించిన వైద్య సేవలకు సంబంధించిన పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని ఎన్టీఆర్ వైద్య సేవ నెట్‌వర్క్ ఆస్పత్రుల యాజమాన్యాలు ఆరు నెలలుగా డిమాండ్ చేస్తున్నాయి. ఈ డిమాండుతో ఆంధ్రప్రదేశ్ స్పెషాలిటీ హాస్పిటల్స్ అసోసియేషన్ (ఆషా) ఆధ్వర్యాన నిరసన బాట పట్టాయి. బకాయిలు విడుదల చేయకపోతే వైద్య సేవలు నిలిపివేస్తామని ప్రభుత్వానికి ఇదివరకే రెండుసార్లు నోటీసులు ఇచ్చాయి. పలుమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాయి. అయినప్పటికీ సర్కారు పట్టించుకోకపోవడంతో నెట్‌వర్క్ ఆస్పత్రులు శుక్రవారం నుంచి ఎన్టీఆర్ వైద్య సేవ చికిత్సలు నిలిపివేశారు. ఈ మేరకు ఆస్పత్రుల ఎదుట బోర్డులు సైతం పెట్టేశారు. దీంతో, ఖరీదైన వైద్యం చేయించుకునే ఆర్థిక స్తోమత లేని నిరుపేదలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

గుదిబండగా బకాయిలు

పేద, మధ్యతరగతి ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని ఉచితంగా అందించాలన్నది ఆరోగ్యశ్రీ పథకం లక్ష్యం. ఈ పథకం పేరును కూటమి సర్కారు 'ఎన్టీఆర్ వైద్య సేవ'గా మార్చింది. ఈ పథకం కింద జిల్లాలోని 81 ఆస్పత్రుల్లో ఉచిత వైద్య సేవలు అందిస్తూండగా వీటిలో ప్రైవేటు ఆస్పత్రులు 40 ఉన్నాయి. వీటికి ప్రభుత్వం రూ.150 కోట్లకు పైగా బకాయి పెట్టింది. గుండె, చర్మం, ఈఎన్‌టీ, గ్యాస్ట్రో, జనరల్ మెడిసిన్, సర్జరీ, మూత్రపిండ శస్త్ర చికిత్సల వంటి వాటికి సైతం బిల్లులు చెల్లించలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచీ అందించిన వైద్య సేవలకు ఇప్పటి వరకూ ఎటువంటి చెల్లింపులూ చేయలేదు. ఈ బకాయిలు ఆస్పత్రుల నిర్వహణకు గుదిబండలా మారడం, ఎన్నిసార్లు కోరినా ప్రభుత్వం చెల్లించకపోవడంతో ప్రైవేటు ఆస్పత్రులన్నింటిలోనూ ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా ఓపీ, డయాగ్నోస్టిక్స్, ఇన్వెస్టిగేషన్ సేవలను నిలిపివేశారు.



ఎన్టీఆర్ వైద్య సేవలు నిలిపివేస్తున్నట్లు రాజమహేంద్రవరంలోని ఓ నెట్‌వర్క్ ఆస్పత్రి వద్ద ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ



ఆరు నెలల్లో రెండోసారి..

బకాయిలు చెల్లించకపోవడంతో మందులు, సర్జికల్ పరికరాల కొనుగోలు, వైద్యులు, సిబ్బందికి జీతాల చెల్లింపుతో పాటు, విద్యుత్ బిల్లులు చెల్లించేందుకు సైతం ఇబ్బందులు పడుతున్నామని నెట్‌వర్క్ ఆస్పత్రుల యాజమాన్యాలు పలుమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. బకాయిలు వెంటనే చెల్లించాలనే డిమాండుతో గత ఏప్రిల్‌లో ఎన్టీఆర్ వైద్య సేవలు నిలిపివేశాయి. అప్పట్లో సీఎం స్థాయిలో చర్చలు జరిపి, బిల్లులు చెల్లిస్తామని హామీ ఇచ్చారు. కానీ, అది హామీకే పరిమితం కావడం, నయాపైసా కూడా బకాయి చెల్లించకపోవడంతో మళ్లీ వైద్య సేవలు నిలిపివేశారు.

వైఎస్సార్ సీపీ హయాంలో..

వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చాక 938 చికిత్సా విధానాలతో (ప్రొసీజర్లు) ప్రారంభమైన ఆరోగ్యశ్రీ ప్రస్థానం 3,275 ప్రొసీజర్లకు విస్తరించింది. ఆస్పత్రుల్లో మౌలిక వసతులు, డ్యూటీ డాక్టర్, స్పెషలిస్టు వైద్యులతో పాటు నర్సు, పారా మెడికల్ సిబ్బంది తప్పనిసరిగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నారు. గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పథకం కింద జిల్లాలోని 2,48,805 మందికి వైద్య సేవలు, శస్త్రచికిత్సల కోసం రూ.508,49,95,571 వెచ్చించింది. గత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన సంస్కరణలతో ఆరోగ్యశ్రీలో ఖరీదైన వ్యాధులకు సైతం చికిత్స చేయించే వెసులుబాటు కలిగింది. బైలాట్రల్ కాక్లియర్ ఇంప్లాంటేషన్‌కు రూ.11.97 లక్షలు, అల్లోజెనిక్ బోన్‌మ్యారో స్టెమ్ సెల్ ట్రాన్స్‌ప్లాంటేషన్ (14 ఏళ్ల పైన) రూ.11 లక్షలు, గుండె మార్పిడికి రూ.10.77 లక్షలు వెచ్చించే అవకాశం కల్పించారు. కుటుంబ వార్షిక చికిత్స పరిమితిని కూడా రూ.5 లక్షల నుంచి ఏకంగా రూ.25 లక్షలకు పెంచారు.

జిల్లాలో గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో ఆరోగ్యశ్రీ చికిత్స వివరాలు

సంవత్సరం	చికిత్స పొందిన వారు	వెచ్చించిన మొత్తం (రూ.కోట్లు)
2019-20	25,750	62.71
2020-21	29,602	62.15
2021-22	47,039	89.48
2022-23	1,46,414	294.15

పథకం నిర్వీర్యానికి నేడు కుట్ర

ఇటువంటి బృహత్తర పథకాన్ని నిర్వీర్యం చేసి, దాని స్థానంలో ఆయుష్మాన్ భారత్‌ను తీసుకు రావడంపై కూటమి ప్రభుత్వం మక్కువ చూపుతోంది. దీని ద్వారా ఆరోగ్య బీమా పథకం అమలు చేసే యోచనలో ఉంది. బీమా పథకంలో వ్యాధుల సంఖ్య 1,900 లోపే ఉంటుంది. ప్యాకేజీ సైతం తక్కువగా ఉండటంతో ప్రైవేటు ఆస్పత్రులు ఆయుష్మాన్ భారత్‌పై ఆసక్తి చూపడం లేదు. ప్రస్తుతం ఎన్టీఆర్ వైద్య సేవలో ఒక్కో కుటుంబానికి రూ.25 లక్షల మేర హెల్త్ కవరేజ్ లభిస్తోంది. అదే బీమా అమలు చేస్తే పేద, మధ్య తరగతి ప్రజలపై తీవ్ర భారం పడుతుంది. క్లెయిముల పరిష్కారంలో ఆయా బీమా కంపెనీలు ఏవిధంగా వ్యవహరిస్తాయో అర్థం కాని పరిస్థితి.

ఇవీ సమస్యలు

- ఎన్టీఆర్ వైద్యసేవ పథకం కింద వివిధ చికిత్సలకు ప్రభుత్వం చెల్లిస్తున్న రేట్లు ఏమాత్రం చాలడం లేదని నెట్‌వర్క్ ఆస్పత్రులు చెబుతున్నాయి. 2010 నాటి ధరలే ఇప్పటికీ అమలు చేస్తున్నారని, అవి తమకు గిట్టుబాటు కావడం లేదని అంటున్నారు.
- 2008లో ఓపెన్ హార్ట్ సర్జరీకి ప్రభుత్వం రూ.95 వేలు చెల్లించేది. 2025లో కూడా అదే ప్యాకేజీ అమలు చేస్తే ఎలాగని ఆస్పత్రుల యాజమాన్యాలు ప్రశ్నిస్తున్నాయి. ఈ సర్జరీకి ప్రస్తుతం రూ.1,18,881 ఖర్చవుతోందని చెబుతున్నాయి.
- 2010లో ఆరోగ్యశ్రీ అడ్మిషన్లు 20 శాతం ఉంటే.. ప్రస్తుతం అది 80 శాతానికి పెరిగింది. అయినప్పటికీ వైద్యం అందిస్తున్నా బిల్లులు చెల్లించకపోవడంతో స్థాయిని బట్టి ఒక్కో ఆస్పత్రికి రూ.5 కోట్లకు పైగా అప్పుల భారం పడుతోందని అంటున్నాయి.
- 2010లో డిస్పోజబుల్, స్టెరైల్ గ్లౌజ్ రూ.10 ఉంటే ప్రస్తుతం అది రూ.22కు పెరిగింది. ఐవీ కాన్యూలా రూ.22 నుంచి ప్రస్తుతం రూ.40కి చేరింది. అప్పటికి ఇప్పటికీ వీటి ధరలు 82 శాతం పెరిగాయి.
- ట్రస్ట్‌తో ఎంఓయూ ఖర్చు గతంలో రూ.10 వేలు ఉండగా.. ప్రస్తుతం రూ.40 వేలకు పెరిగింది.
- 5, 10 ఎంఎల్ సిరంజి ధర గతంలో రూ.3 ఉంటే ప్రస్తుతం 100 శాతం పెరిగి, రూ.6కు చేరింది.
- సాధారణ సెలైన్ 500 ఎంఎల్ గతంలో రూ.20 ఉంటే ప్రస్తుతం రూ.40 పలుకుతోంది. దీనిపై సైతం ఆస్పత్రులకు 100 శాతం భారం పడుతోంది.
- కుట్లు వేసే మెటీరియల్ గతంలో రూ.135 ఉంటే.. ప్రస్తుతం రూ.325కు పెరిగింది. కానీ ప్రభుత్వ ప్యాకేజీ మాత్రం పెరగలేదు.

వైద్య కళాశాలల ప్రైవేటీకరణపై ప్రజా ఉద్యమం

- వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెల్లుబోయిన వేణు
- కోటి సంతకాల సేకరణ పోస్టర్ ఆవిష్కరణ



కోటి సంతకాల సేకరణ కార్యక్రమం పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న చెల్లుబోయిన వేణు, నాయకులు

రాజమహేంద్రవరం రూరల్: పేదలకు ఉచితంగా నాణ్యమైన వైద్యం, వైద్య విద్యను అందుబాటులోకి తీసుకు రావాలనే సమున్నత లక్ష్యంతో గత ముఖ్యమంత్రి, వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 17 ప్రభుత్వ వైద్య కళాశాలల నిర్మాణానికి శ్రీకారం చుట్టారని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ అన్నారు. ఆ లక్ష్యాన్ని నీరుగార్చేలా ప్రస్తుత సీఎం చంద్రబాబు ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటీకరిస్తున్నారని, తద్వారా ఆ వర్గాలకు నాణ్యమైన వైద్యం, వైద్య విద్యను దూరం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమం పోస్టర్‌ను బొమ్మూరులోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో పార్టీ నాయకులతో కలసి ఆయన శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, వైద్య కళాశాలల ప్రైవేటీకరణ వలన పేద, మధ్య తరగతి విద్యార్థులు తీవ్రంగా నష్టపోతారని అన్నారు.

45 రోజుల పాటు విస్తృత కార్యక్రమం

ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా వైఎస్ జగన్ పిలుపు మేరకు ప్రజలు, ప్రజా సంఘాలతో కలసి జిల్లావ్యాప్తంగా గ్రామ స్థాయి వరకూ శుక్రవారం నుంచి నవంబరు 26వ తేదీ వరకూ 45 రోజుల పాటు ప్రజా ఉద్యమం చేపడుతున్నామని వేణు చెప్పారు. సంతకాల సేకరణ ప్రజా ఉద్యమంలో భాగంగా రచ్చబండ నిర్వహిస్తామన్నారు. ప్రతి నియోజకవర్గంలో ఆ నియోజకవర్గ ఇన్‌చార్జిల ఆధ్వర్యాన పోస్టర్ల ఆవిష్కరణతో ఈ కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. సంతకాల సేకరణలో భాగంగా నాయకులు రచ్చబండ కార్యక్రమంలో పాల్గొని ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. అక్టోబర్ 28న నియోజకవర్గ కేంద్రాలు, నవంబరు 12న జిల్లా కేంద్రాల్లో భారీ ర్యాలీలు చేపట్టి, సంబంధిత అధికారులకు వినతిపత్రాలు సమర్పిస్తామని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో 50 వేల నుంచి 60 వేల వరకూ సంతకాలు సేకరిస్తామన్నారు. సంతకాలు సేకరించిన పత్రాలను నవంబరు 23న జిల్లా కేంద్రాల నుంచి వైఎస్సార్ సీపీ కేంద్ర కార్యాలయానికి పంపిస్తామని చెప్పారు.

ప్రజల ఆస్తికి సంరక్షకులుగా ఉండాలి

నర్సీపట్నంలో మెడికల్ కాలేజీకి జీఓ లేదంటూ అక్కడి నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న రాష్ట్ర శాసన సభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు బాధ్యతారహితంగా చెప్పారని, దీనిని వైఎస్ జగన్ చాలెంజ్‌గా తీసుకుని అక్కడికే వెళ్లి సంబంధిత జీఓను లక్షలాదిగా తరలి వచ్చిన ప్రజల సమక్షంలో చూపించారని వేణు అన్నారు. కళ్లుండీ చూడలేని రీతిలో సాగిస్తున్న అహంకారపూరితమైన మాటలకు స్వస్తి చెప్పాలని హితవు పలికారు. ప్రజల ఆస్తికి సంరక్షకులుగా ఉండాల్సిన పాలకులు ఇష్టానుసారం వ్యవహరించడాన్ని ప్రశ్నిస్తున్న ప్రతిపక్షానికి ప్రజలు అండగా నిలవాలని కోరారు. కోటి సంతకాల సేకరణ ఉద్యమంలో ప్రతి గ్రామంలోనూ ప్రజలందరూ భాగస్వాములు కావాలని వేణు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ కడియం మండల కమిటీ అధ్యక్షుడు యాదల సతీష్‌చంద్ర స్టాలిన్, రాష్ట్ర కార్యదర్శి నక్కా శ్రీనగేష్, మాజీ వైస్ ఎంపీపీ నక్కా రాజబాబు, పార్టీ వివిధ విభాగాల నేతలు ఎంఎం ఆలీ, అంగాడి సత్యప్రియ, విప్పర్తి ఫణికుమార్, విజయకుమార్, ముత్యాల పోసికుమార్, పెయ్యల రాజేష్, ముద్దాల అను తదితరులు పాల్గొన్నారు.

ఉపాధికీ ఈ-కేవైసీ

- మొబైల్ మానిటరింగ్ సిస్టం యాప్‌లో వివరాల నమోదు
- ఈ ప్రక్రియ చేయించుకోకపోతే పని ఇచ్చేందుకు నో చాన్స్

రాజమహేంద్రవరం రూరల్: ఉపాధి హామీ పనుల్లో పారదర్శకత కొరవడిందన్న ఆరోపణలు తరచూ వస్తున్నాయి. అలాగే, తరచూ సోషల్ ఆడిట్‌లో నిధుల దుర్వినియోగమైనట్లు వెల్లడవుతోంది. క్షేత్ర స్థాయిలో జరుగుతున్న ఈ అక్రమాలు, అవినీతికి చెక్ పెట్టేందుకే కేంద్ర ప్రభుత్వం ఈ-కేవైసీ విధానం అమలు చేయాలని నిర్ణయించింది. ఈ విధానం వలన పనుల్లో పారదర్శకత పెరుగుతుందని, ఒకరి జాబ్ కార్డుపై మరొకరు పని చేసే అవకాశం ఉండదని అధికారులు అంటున్నారు. ఈ నేపథ్యంలో ఉపాధి హామీ పథకం కూలీలు తప్పనిసరిగా ఈ-కేవైసీ నమోదు చేయించుకోవాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. దీని కోసం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్ఆర్ఈజీఎస్) మొబైల్ మానిటరింగ్ సిస్టం యాప్‌ను ఇటీవల ప్రవేశ పెట్టింది.

దీని ద్వారా ఉపాధి కూలీల ఆధార్, ఉపాధి వివరాలు నమోదు చేసి, ముఖ గుర్తింపు ఫొటో యాప్‌లో అప్‌లోడ్ చేస్తారు. కూలీలు తమ ఆధార్, జాబ్ కార్డులతో గ్రామంలోని ఉపాధి హామీ సిబ్బందిని సంప్రదిస్తే ఈ-కేవైసీ ప్రక్రియ పూర్తి చేస్తారు. అయితే, ఆధార్ కార్డును కూలీలు తప్పనిసరిగా అప్‌డేట్ చేసుకుని ఉండాలి. ఈ-కేవైసీ చేయించుకోని వారికి ఇకపై పని కల్పించడం వీలు కాదని కేంద్రం స్పష్టం చేసింది. జిల్లాలో ఈ నెల 7వ తేదీ వరకూ 1,81,806 మంది యాక్టివ్ ఉపాధి హామీ కూలీలు ఉండగా 71,540 మంది (53.15 శాతం) ఈ-కేవైసీ చేయించుకున్నారు.




రాజమహేంద్రవరం రూరల్‌లో ఉపాధి హామీ కూలీలకు ఈ-కేవైసీ చేస్తున్న సిబ్బంది

మండలాల వారీగా ఈ నెల 7వ తేదీ నాటికి పూర్తయిన ఈ-కేవైసీ వివరాలు

మండలం	యాక్టివ్ కూలీలు	ఈ-కేవైసీ పూర్తి
గోకవరం	17,024	9,445
నిడదవోలు	9,275	5,921
సీతానగరం	9,567	5,775
గోపాలపురం	16,277	9,954
నల్లజర్ల	16,353	8,502
కోరుకొండ	12,815	7,045
రాజమహేంద్రవరం రూరల్	3,638	1,903
కొవ్వూరు	7,026	3,994
దేవరపల్లి	11,216	6,375
కడియం	2,957	1,380
తాళ్లపూడి	5,789	3,191
రంగంపేట	13,351	6,484
బిక్కవోలు	14,163	7,323
రాజానగరం	13,460	6,838
పెరవలి	6,133	3,183
చాగల్లు	7,930	3,739
అనపర్తి	9,043	3,395
ఉండ్రాజవరం	5,557	2,057
	1,81,806	71,540

ఈ-కేవైసీ చేయించుకోవాలి



ఉపాధి హామీ కూలీలు తప్పనిసరిగా వీలైనంత త్వరగా ఈ-కేవైసీ చేయించుకోవాలి. నమోదు ప్రక్రియ ఇప్పటికే ప్రారంభించాం. జాబ్ కార్డుతో ఆధార్ అనుసంధానం చేసే ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని సిబ్బందికి ఆదేశాలిచ్చాం. కూలీలు

– ఎ.నాగమహేశ్వరరావు, జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్, డ్వామా

'నన్నయ'లో 14 నుంచి ఫుడ్ ఫెస్టివల్



బ్రోచర్ విడుదల చేస్తున్న వీసీ ఆచార్య ప్రసన్నశ్రీ తదితరులు

రాజానగరం: ఆదికవి నన్నయ యూనివర్సిటీ ప్రాంగణంలో మూడు రోజుల పాటు జరిగే మెగా ఫుడ్ ఫెస్టివల్ ఈ నెల 14న ప్రారంభమవుతుందని వీసీ ఆచార్య ఎస్.ప్రసన్నశ్రీ తెలిపారు. దీనికి సంబంధించిన బ్రోచర్‌ను ఆమె శుక్రవారం విడుదల చేశారు. అక్టోబరు 16 ప్రపంచ ఆహార దినోత్సవాన్ని పురస్కరించుకుని, గోదావరి రుచులు, అభిరుచులను తెలియజేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపడుతున్నామని వివరించారు. ఆహార పదార్థాల తయారీలో చేయి తిరిగిన ఔత్సాహికులు ఈ కార్యక్రమంలో పాల్గొని, ప్రతిభ చాటాలన్నారు. వివరాలకు 8639 550 186 నంబర్‌కు ఫోన్ చేయవచ్చన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య కేవీ స్వామి, ప్రిన్సిపాల్ డాక్టర్ పి.వి జయనిర్మల, హెచ్ఓడీ ఆచార్య డి.కల్యాణి, అధ్యాపకులు ఎంఎం కృష్ణవేణి, కె.సింధుజ పాల్గొన్నారు.

రత్నగిరి మెయిన్ క్యాంటీన్ వద్ద మినీ క్యాంటీన్

అన్నవరం: రత్నగిరిపై ఈఓ కార్యాలయం దిగువన మెయిన్ క్యాంటీన్ వద్ద మినీ క్యాంటీన్ ఏర్పాటు చేయనున్నారు. దీని కోసం శుక్రవారం నిర్వహించిన టెండర్ కం బహిరంగ వేలంలో నెలకు రూ.1.80 లక్షలకు పాలక మండలి శుక్రవారం రాత్రి పాట ఖరారు చేసింది. ఈ మినీ క్యాంటీన్ దక్కించుకున్న పాటదారు కార్తిక మాసం నుంచి ఇక్కడ కాఫీ, టీ, ఫలహారాలు, స్నాక్స్, కూల్‌డ్రింక్స్, వాటర్ బాటిల్స్ విక్రయించాల్సి ఉంటుంది. భోజనాలు పెట్టేందుకు, వివాహాది శుభకార్యాలకు భోజనాలు అడ్వాన్స్‌గా బుక్ చేసేందుకు అవకాశం లేదని దేవస్థానం పేర్కొంది. దేవస్థానం వ్యవస్థాపక ధర్మకర్త ఐవీ రోహిత్, ఈఓ వీర్ల సుబ్బారావు, ఇతర అధికారులతో సమావేశమై పాలక మండలి తరఫున పలు తీర్మానాలు చేశారు.

ఇతర తీర్మానాలు

- దేవస్థానం విశ్రాంత వేద పండితుడు, త్రివేది కపిలవాయి రామశాస్త్రి సోమయాజులును ప్రత్యేక వైదిక సలహాదారుగా, దైవజ్ఞ బ్రహ్మ తంగిరాల వేంకట పూర్ణప్రసాద్ సిద్ధాంతిని దేవస్థానం సిద్ధాంతిగా నియమించారు.
- సర్క్యులర్ మండపంలో వెదురుతో చేసిన రోలింగ్ మ్యాట్లు వేలాడదీయడానికి 1,230 అడుగులకు రూ.61,500తో కొనుగోలు చేయాలి.
- స్మార్త ఆగమ పాఠశాల వసతి గృహాల్లో రూ.6 లక్షలతో మీడియం డెన్సిటీ ఫైబర్ బోర్డు కొనుగోలుకు ఆమోదం.
- సత్యదేవుని గిరి ప్రదక్షిణలో భక్తులకు పంపిణీ చేయడానికి టెండర్ ద్వారా 70 పైసలకు వాటర్ ప్యాకెట్, రూ.6.70కు వాటర్ బాటిల్ కొనుగోలుకు తీర్మానం.
- ప్రకాష్ సదన్‌లో పాడైన విద్యుత్ స్విచ్ బోర్డులు, స్విచ్‌ల స్థానంలో కొత్తవి ఏర్పాటుకు పిలిచిన టెండర్ రూ.4.72 లక్షలకు ఆమోదం.
- సత్యదేవుని తెప్పోత్సవం రోజున విద్యుద్దీపాలంకరణ టెండర్‌కు రూ.6.14 లక్షలతో ఆమోదం.
- తెప్పోత్సవం ఏర్పాట్లకు దత్తత ఆలయాలైన తొండంగి ఉమా రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో రూ.90 వేలు, కోరుకొండ దేవస్థానంలో రూ.1.40 లక్షలు ఖర్చు చేయాలి.

ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం

సీటీఆర్ఐ (రాజమహేంద్రవరం): ప్రతి యువకుడూ కనీసం ఒక పరిశ్రమను స్థాపించి స్వయం సమృద్ధి దిశగా అడుగులు వేయాలని జిల్లా కలెక్టర్ కీర్తి అన్నారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన యువ పారిశ్రామికవేత్తలకు ఎన్నో అవకాశాలు అందుబాటులో ఉన్నాయని, వాటిని వినియోగించుకోవాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల శాఖ నిర్వహిస్తున్న నేషనల్ ఎస్సీ, ఎస్టీ హబ్ ఆధ్వర్యాన ఔత్సాహిక ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తల కోసం కలెక్టరేట్‌లో శుక్రవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పరిశ్రమలు ఏర్పాటు చేసే సమయంలో ఎదురయ్యే ఇబ్బందులను జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకురావాలని సూచించారు. పారిశ్రామికవేత్తల సమస్యల పరిష్కారానికి జిల్లా స్థాయిలో ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పథకాల ద్వారా అందుబాటులో ఉన్న సబ్సిడీలు, మార్కెట్ అవకాశాలు, శిక్షణ, రుణ సౌకర్యాల గురించి పూర్తి అవగాహన కల్పించాలన్నారు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రభుత్వ టెండర్ల వంటి వాటిలో పాల్గొనడానికి ఎస్సీ ఎస్టీ హబ్ ద్వారా అవసరమైన సహకారం అందిస్తారని తెలిపారు. రిజిస్ట్రేషన్ ఫీజు రూ.100 చెల్లించి ఈ హబ్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని కలెక్టర్ చెప్పారు. నేషనల్ స్మాల్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ జోనల్ జనరల్ మేనేజర్ వి.సురేష్‌బాబు మాట్లాడుతూ, మరింత సమాచారానికి 'నేషనల్ ఎస్సీ, ఎస్టీ. హబ్, నేషనల్ స్మాల్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ లిమిటెడ్, టెక్నికల్ సర్వీస్ సెంటర్, కుషాయిగూడ, హైదరాబాద్' చిరునామాలో సంప్రదించాలని సూచించారు. లేదా 040-27125618, 27125718 టోల్ ఫ్రీ నంబర్లలో సంప్రదించవచ్చని తెలిపారు.



అదివో.. అల్లదివో..

- వాడపల్లిలో ఆధ్యాత్మిక పరిమళాలు
- బ్రహ్మాండ నాయకునికి బ్రహ్మోత్సవాలు ప్రారంభం
- తొలిరోజు పరావాసుదేవ అలంకరణలో స్వామివారు


వాడపల్లిలో స్వామివారికి పూజలు చేస్తున్న ఆలయ ఈఓ చక్రధరరావు దంపతులు, పండితులు


స్వర్ణాభరణాల అలంకరణతో స్వామి, అమ్మవార్లు


వాడపల్లి మాడ వీధుల్లో శేష వాహనంపై ఊరేగుతున్న శ్రీవారు

కొత్తపేట: కోనసీమ వెంకన్నగా.. ఏడు వారాల స్వామిగా.. పూజలందుకుంటున్న బ్రహ్మాండ నాయకుని బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి.. ఆత్రేయపురం మండలం వాడపల్లిలో స్వయంభువుగా వేంచేసిన శ్రీ, భూ సమేత వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు ఆశ్వయుజ బహుళ చవితి శుక్రవారం ఆరంభమయ్యాయి. తొలిరోజు ఆ స్వామిని చూసిన భక్తజనం మురిసిపోయింది. రాష్ట్రం నలుమూలల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామిని కొలిచారు. శేష వాహనంపై శ్రీవారి విహార ఘట్టం కన్నుల వైకుంఠంగా సాగింది. గోవింద నామస్మరణతో వాడపల్లి క్షేత్రం మార్మోగింది. ఆలయ ప్రాంగణం, మాడ వీధులు రంగు రంగుల పూలమాలలు, విద్యుత్ అలంకరణలతో కనువిందు చేసింది. దేవదాయ – ధర్మదాయ శాఖ డిప్యూటీ కమిషనర్, దేవస్థానం ఈఓ నల్లం సూర్యచక్రధరరావు ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకుడు ఖండవిల్లి ఆదిత్య అనంత శ్రీనివాస్, అర్చక బృందం, వివిధ ప్రాంతాల నుంచి వేద పండితులు ఉదయం నుంచి రాత్రి వరకూ నిరంతరాయంగా స్వామివారికి విశేష పూజలు, అభిషేకాలు, హోమాలు, వాహన సేవ, ఊరేగింపు తదితర కార్యక్రమాలు నిర్వహించడంతో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసింది. తెల్లవారు జామునే సుప్రభాత సేవతో స్వామివారిని మేల్కొలిపి, అనంతరం తీర్థ బిందెలతో గోదావరి జలాలను తీసుకువచ్చి అభిషేకించారు. గోత్ర నామాలతో పూజలు చేశారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఉదయం 9.35 గంటల నుంచి స్వామివారికి స్వస్తి వచనం, పుణ్యాహ వాచనం, దీక్షాధారణ, అగ్నిప్రతిష్ఠాపన, విశేషార్చన, తీర్థప్రసాద గోష్ఠి నిర్వహించారు. సాయంత్రం 4 గంటల నుంచి మృత్యుంగ్రహణ, శాలా విహరణ, అంకురార్పణ, వాస్తుపూజ, వాస్తుహోమం, ధ్వజారోహణ, బలిహరణ, నీరాజన మంత్రపుష్పం తదితర కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. దేవస్థానం తరఫున ఈఓ చక్రధరరావు దంపతులు స్వామి, అమ్మవార్లకు పట్టువస్త్రాలు సమర్పించారు.

శేషవాహనంపై శ్రీవారి విహారం

బ్రహ్మోత్సవాలు ప్రారంభ వేళ స్వామివారు పరావాసుదేవగా భక్తులకు దర్శనమిచ్చారు. రాత్రి 7.30 గంటలకు శేషవాహనంపై స్వామివారిని అలంకరించగా, మాడ వీధుల్లో ఊరేగించారు. ఈ సందర్భంగా పండితులు శేష వాహనంపై శ్రీవారు విహార ఘట్టం విశిష్టతను వివరించారు. వైకుంఠంలో శ్రీమన్నారాయణ స్వామి శేష పాన్పుపై ఉంటారని తెలిపారు. బ్రహ్మోత్సవాల్లో ప్రథమ వాహనం శేష వాహనం అని, ఈ వాహనంపై స్వామివారిని దర్శిస్తే వైకుంఠంలో శ్రీమన్నారాయణుని దర్శించిన ఫలితం లభిస్తుందని వివరించారు. ఆ విధంగా స్వామివారిని దర్శించిన భక్తులు ఆనంద డోలికల్లో తేలియాడారు.

తొలిరోజు కార్యక్రమాల్లో ఏలూరు రేంజ్ డీఐజీ అశోక్‌కుమార్, జిల్లా ఎస్పీ రాహుల్ మీనా పాల్గొని స్వామివారిని దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారిని ఈఓ చక్రధరరావు సత్కరించి, స్వామివారి చిత్రపటాలను అందజేశారు. పలువురు ప్రముఖులు, నాయకులు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. రావులపాలెం రూరల్ సీఐ సీహెచ్ విద్యాసాగర్ ఆధ్వర్యంలో ఎస్సై రాము పోలీసు బందోబస్తు నిర్వహించారు.

నేటి కార్యక్రమాలు ఇలా..

వెంకన్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండో రోజు శనివారం బ్రహ్మోత్సవాల నిత్య పూజలు, హోమాలు, అభిషేకాలతో పాటు ఉదయం మహా పుష్పయాగం నిర్వహిస్తారు. సాయంత్రం సహస్ర దీపాలంకరణ సేవ, రాత్రి సరస్వతి అలంకరణతో హంస వాహనసేవ ఉంటుంది.

పీపీపీ విధానాన్ని వ్యతిరేకిస్తూ నిరసన


అంతర్వేది మినీ ఫిషింగ్ హార్బర్‌లో నిరసన వ్యక్తం చేస్తున్న మత్స్యకారులు

సఖినేటిపల్లి: అంతర్వేది మినీ ఫిషింగ్ హార్బర్ నిర్వహణలో పీపీపీ విధానాన్ని వ్యతిరేకిస్తూ శుక్రవారం హార్బర్‌లో స్థానిక మత్స్యకారులు నిరసన వ్యక్తం చేశారు. హార్బర్ నిర్వహణ ప్రైవేటు వ్యక్తులకు అప్పగించడం వల్ల తమ జీవనోపాధి దెబ్బతింటుందని, దీనిని తక్షణం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా స్థానికుడు వనమాలి శ్రీనివాసరావు మాట్లాడుతూ సుమారు 40 ఏళ్లుగా ఇక్కడ జీవిస్తున్నామని, ఎటువంటి సమాచారం ఇవ్వకుండా హార్బర్ నిర్వహణను పీపీపీ పద్ధతిలో టెండర్ ప్రక్రియ చేపట్టి కాంట్రాక్టర్‌కు అప్పగించాలని ప్రభుత్వం చూస్తుందన్నారు. హార్బర్ నిర్మాణానికి ఫిషర్‌మెన్ ఫీల్డ్ లేబర్ కోఆపరేటివ్ సొసైటీ భూమి 20 ఎకరాలు ఇచ్చామని, గ్రామస్తులతో పాటు వేర్వేరు ప్రాంతాలకు చెందిన వారంతా కలసి ఇక్కడ మంచి వాతావరణంలో వేట కొనసాగిస్తున్నట్టు తెలిపారు. స్థానికేతరులు వేట విరామం సమయంలో స్వగ్రామాలకు వెళ్లి, అనంతరం తిరిగి వచ్చి తమతో పాటు ఉంటారని అన్నారు. కాగా పీపీపీ పద్ధతిలో కొంత మంది తమకు కావాల్సిన వారిని జీతాలకు పెట్టుకుని, తమను బయటకు గెంటేసే పద్ధతిలో ఉన్నారని, మత్స్య సంపదను ఇక్కడ అమ్మడానికి వీల్లేదంటూ అప్పుడే ఒత్తిళ్లు తెస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేటు వ్యక్తుల నిర్వహణ వల్ల తమ బతుకు తెరువుకు ఇబ్బందిగా మారనుందని, తమకు పూర్తి న్యాయం చేసే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. గ్రామస్తుడు పొన్నాల జయకృష్ణ మాట్లాడుతూ గ్రామస్తుల జీవనోపాధి మెరుగుపర్చేందుకు హార్బర్‌కు స్థలం ఇచ్చామని, గ్రామంలో ఎవరినీ సంప్రదించకుండా మధ్యస్థంగా పీపీపీ పద్ధతిలో టెండర్ ప్రక్రియకు చర్యలు తీసుకోవడం తగదని అన్నారు. పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

భారీగా బాణసంచా స్వాధీనం


బోడసకుర్రులో పోలీసులు స్వాధీనం చేసుకున్న బాణసంచా

అల్లవరం: బోడసకుర్రు పోస్టాఫీస్ సమీపంలో నిల్వ ఉంచిన మందుగుండు సామగ్రిని అల్లవరం పోలీసులు శుక్రవారం స్వాధీనం చేసుకున్నారు. ముందస్తు సమాచారం మేరకు ఎస్సై సంపత్‌కుమార్ ఆధ్వర్యంలో అల్లవరం పోలీసులు దాడి చేసి బాణసంచాను గుర్తించారు. బోడసకుర్రు పోస్టాఫీస్‌ను ఆనుకుని కిరాణా వ్యాపారం చేస్తున్న జక్కా కామేశ్వరరావు ఇంటి వెనుక బాత్‌రూమ్‌లో నిల్వ చేసిన బాణసంచాను సీఐ ప్రశాంత్‌కుమార్, తహసీల్దార్ వీపీఎల్ నరసింహారావు సమక్షంలో మూటలుగా కట్టి ట్రాక్టర్‌లోకి లోడ్ చేసి నిషిద్ధ ప్రదేశానికి తరలించారు. ఈ బాణసంచా విలువ రూ.1.94 లక్షలు ఉంటుందని సీఐ ప్రశాంత్‌కుమార్ తెలిపారు. అనుమతులు లేకుండా బాణసంచా నిల్వ చేసినా, తరలించినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.

యువకుడి మృతికి కారణమైన ఇద్దరి అరెస్ట్

సీతానగరం: మండలంలోని మునికూడలికు చెందిన మురాల అనిల్‌దేవ (22) మృతికి కారణమైన బొబ్బిల్లంకకు చెందిన కప్పల సతీష్, రాజమహేంద్రవరానికి చెందిన కాలుకురాస వరుణ్ (చిన్న)లను అరెస్ట్ చేసి, కోర్టులో హాజరుపర్చగా రిమాండ్ విధించారని ఎస్సై డి.రామ్‌కుమార్ శుక్రవారం తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. గత నెల 29న అనిల్‌దేవ మునికూడలిలోని ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకోగా కేసు నమోదైంది. మృతుని తల్లి కువైట్ నుంచి వచ్చిన అనంతరం ఈ నెల 3న కుటుంబ సభ్యుల సమక్షంలో శవ పరీక్ష నిర్వహించారు. కేసు విచారణ అనంతరం సెక్షన్‌లను మార్పు చేసి, అనిల్‌దేవను బెదిరించిన ఘటనలో సతీష్, వరుణ్‌లను అరెస్ట్ చేశారు. ఈ కేసు విచారణ కొనసాగుతుందని, ఇందులో ఇంకా ఎవరైన పాత్ర ఉందని తేలితే అరెస్ట్ చేస్తామని ఎస్సై వివరించారు.

అగ్ని ప్రమాద బాధిత కుటుంబాలను ఆదుకోవాలి


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ప్రజా సంఘాల నాయకులు

రామచంద్రపురం: రాయవరంలో శ్రీగణపతి ఫైర్ వర్క్స్ కేంద్రంలో సంభవించిన అగ్ని ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు ప్రభుత్వం రూ. 50 లక్షల చొప్పున పరిహారం ప్రకటించి, ఆదుకోవాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం స్థానికంగా జరిగిన విలేకరుల సమావేశంలో ఐఎఫ్‌టీయూ ఉమ్మడి జిల్లా కార్యదర్శి చీకట్ల వెంకటేశ్వరరావు, పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.సిద్ధూ, ఏఐకేఎంఎస్ జిల్లా నాయకుడు వెంటపల్లి భీమశంకరం తదితరులు మాట్లాడారు. ఆ ఫైర్ వర్క్స్‌లో సుమారు 50 మంది కార్మికులు పనిచేస్తుండగా, ఆ రోజు 30 మంది మాత్రమే వచ్చారని, భోజన విరామ సమయంలో ప్రమాదం సంభవించడంతో మరణాల సంఖ్య కొంత తగ్గిందన్నారు. అయినప్పటికీ, నీటి వనరులు అందుబాటులో లేకపోవడం, అగ్నిమాపక చర్యల్లో నిర్లక్ష్యం కారణంగా ప్రమాదం తీవ్రరూపం దాల్చిందన్నారు. ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా రెవెన్యూ, అగ్నిమాపక, పరిశ్రమల, కార్మిక శాఖలు నిరంతర పర్యవేక్షణ చేయాలన్నారు. రాష్ట్ర హోం శాఖ మంత్రి అనిత సంఘటన స్థలాన్ని సందర్శించినా ఇప్పటి వరకూ ఎటువంటి నష్ట పరిహారం ప్రకటించకపోవడం విచారకరమన్నారు. క్షతగాత్రులకు రూ.10 లక్షల చొప్పున ఆర్థిక సహాయం ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాయవరం మండలంలోని అన్ని ఫైర్ వర్క్స్ యూనిట్లను తక్షణం తనిఖీ చేసి, భద్రతా ప్రమాణాలపై సమీక్ష చేపట్టాలని అధికారులను కోరారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Education

■ BPT / B.Sc. MLT / DMLT / DANS / DRGA / Imaging / D.Cardio / O.T.Tech / Dialysis in Vijayawada. Scholarship available. Eligible for Govt. Jobs. Ph : 98491 25235 / 76800 65835 [V- 2876]

Real Estate

WANTED PLOTS

■ ప్లాట్లు కొనబడును: హైదరాబాద్, పటాన్ చెరువు, పెద్దకంజర్ల గ్రామములో Sy.No. 120, 121 & 125 లలో ప్లాట్లు కొనబడును. Ph : 9951005666 చంద్రశేఖర్, Hyderabad. [SCA25008885]

Wanted

■ Hyd రియల్ ఎస్టేట్ Co. కై మార్కెటింగ్ Exe కోకాపేట్, శంకర్‌పల్లిలో విల్లాస్, ప్లాట్స్ సేల్స్ కై జీ+కమీ+2 వీలర్+ రూం+ బో+ ఫ్రీ. A:32, నెలక్ష రూ. ఫ్రెష్/Exp: 8341224354 [HA-15628]

■ కన్సల్టెన్సీ కాదు VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీలు/పురుషులు, ఆయా, నర్సులు, వంటవారు, RMP&డాక్టర్స్ కావలెను. జీ॥15వేలు -40వేలు, ఫ్రీరూం+భోజనం. Hyd. 7995365999 [HA-501]

■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్‌లో వృద్ధులను పేషెంట్లను చూసుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి భోజనం. జీ : 18K-20K. Ph : 9640400073, 9160900024 [SCA25008783]

■ డేటా ఎంట్రీ ఆపరేటర్స్ కావలెను. జీతం: రూ.12,000/- నుండి రూ.15,000/- వరకు Cont : శ్రీదేవి హోండా, ఆథరైజ్ డీలర్: హోండా టూ వీలర్స్, టూ టౌన్ పోలీస్ స్టేషన్ దగ్గర, మెయిన్ రోడ్, కాకినాడ. ✆ : 94909 98888. [R-96]

■ నెల్లూరుటౌన్‌లోని ప్రముఖ రెస్టారెంట్లో పని చేయుటకు 5 సంవత్సరాల అనుభవం కలిగిన సౌత్ ఇండియన్ మాస్టర్, టిఫిన్ మాస్టర్, సర్వర్స్, అసిస్టెంట్లు కావలెను. 9000921707. [NA-24449]

■ వాటర్‌వాష్ బాయిస్ & హెల్పర్స్ కావలెను. జీతం : రూ.15,000/- Cont: శ్రీ దేవి హోండా, ఆథరైజ్ డీలర్ : హోండా టూ వీలర్స్, టూ టౌన్ పోలీస్ స్టేషన్ దగ్గర, మెయిన్ రోడ్, కాకినాడ. ✆: 94909 98888 [R-98]

■ షోరూమ్ ఇన్‌ఛార్జ్స్ కావలెను. జీతం: రూ.20,000/- + ఇన్సెంటివ్. Cont: శ్రీదేవి హోండా, ఆథరైజ్ డీలర్ : హోండా టూ వీలర్స్, టూ టౌన్ పోలీస్ స్టేషన్ దగ్గర, మెయిన్ రోడ్, కాకినాడ. ✆ : 94909 98888 [R-100]

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు
సాక్షి క్లాసిఫైడ్స్
నాలుగు లైన్లకు రూ. : 400/-
అదనపు లైనుకు రూ. : 90/-
GST 5% Extra
సర్వే నెం.264, ADB రోడ్, రాజానగరం.
ఫోన్స్: 0883-2483010

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లైయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ వై. శ్రీకాంత్ (చీఫ్ మేనేజర్) మొబైల్ నెం. 80994 44378, ఇ-మెయిల్ ఐడి: sbi.10077@sbi.co.in, ఆస్తి తనిఖీ కొరకు : 89858 67892

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6)కు 9(1) నిబంధనలతో చదువబడు (సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తుల అమ్మకము) SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు భౌతిక స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖాపెట్టిన ఆస్తి/ఆస్తుల ఈ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలాగే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతి పై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీత(లు): శ్రీ జామి మురళీ మోహన్, తండ్రి : జె. రామారావు, ఫ్లాట్ నెం.311, డ్యూయల్ ప్యారడైజ్ అపార్ట్‌మెంట్, ఉమెన్స్ కాలేజ్ దగ్గర, ఎండాడ, విశాఖపట్నం జిల్లా – 530041. వేరొక చిరునామా: శ్రీ జామి మురళీ మోహన్, తండ్రి : జె. రామారావు, ఎల్‌ఐజీ-357, హౌసింగ్ బోర్డు కాలనీ, లాలాచెరువు, రాజమండ్రి, తూర్పుగోదావరి జిల్లా-533101. డిమాండ్ నోటీసు తేది: 05-05-2022
డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం : తేది.05-05-2022 నాటికి రూ.42,34,624/- + తేది.06.05.2022 నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి.
ప్రస్తుత బకాయి మొత్తం: తేది.08-10-2025 నాటికి రూ.47,98,917/- + తేది.09.10.2025 నుండి భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి.

షెడ్యూల్ ఆస్తి వివరములు:
రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.5736/2019, తేది.29.08.2019 ప్రకారం శ్రీ జామి మురళీ మోహన్ గారు తనఖా పెట్టిన స్థిరాస్తి : (ఎ) షెడ్యూలు: తూర్పుగోదావరి జిల్లా, రాజానగరం సబ్-రిజిష్టర్, పాలచర్ల గ్రామం, దివాన్‌చెరువు గ్రామ పంచాయితీ, రాజానగరం మండలం, ఆర్.ఎస్.నెం.554 లోని ఎ.6.63 సెంట్లు మొత్తం విస్తీర్ణంలో దక్షిణం వైపు భాగం (నైరుతి మూల) లోని ఎ.4.90 సెంట్లు భూమి ఎల్.పి.నెం.31/2006/ఆర్ లే అవుట్ ప్రకారం ఆర్.డి.డి. రాజమండ్రి ద్వారా ఆమోదం పొంది ప్లాట్లుగా విభజించబడినది, దీనిలో ప్లాట్ నెం.57 విస్తీర్ణం 427.11 చ॥గ॥లు మరియు ప్లాట్ నెం.58 విస్తీర్ణం 227.33 చ॥గ॥లు., మొత్తం విస్తీర్ణం 654.44 చ॥గ॥లు లేదా 547.17 చ॥మీ॥ల ఖాళీ స్థలం యావత్తు ఆస్తి. హద్దులు: తూర్పు : 62.00 అ॥లు – ఇదే లే అవుట్‌లోని ప్లాట్ నెం.59, దక్షిణం : 95.00 అ॥లు – 33 అ॥ల వెడల్పుతో గల లే అవుట్ ప్లాన్ రోడ్డు, పడమర : 62.00 అ॥లు – ఇతరుల భూమి, ఉత్తరం : 95.00 అ॥లు – ఇతరుల భూమి.
పైన తెలిపిన హద్దులలోని విస్తీర్ణం 654.44 చ॥గ॥లు, దీనిలో 1/24 వంతు అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా 27.27 చ॥గ॥లు లేదా 22.80 చ॥మీ॥ల స్థలం.
(బి) షెడ్యూలు: శ్రావ్య ఎన్‌క్లేవ్ క్రింది అంతస్తు (నైరుతి మూల ఫ్లాట్) నందు 810 చ॥అ॥లు ప్లింత్ ఏరియాతో (బాల్కానీలు, కామన్ ఏరియాలు మరియు కార్ పార్కింగ్‌తో సహా), అసెస్మెంట్ నెం.4243 మరియు ప్రస్తుత డోర్ నెం.4-671తో గల ఫ్లాట్ నెం.101. హద్దులు: తూర్పు : లిఫ్ట్, కామన్ కారిడార్, దక్షిణం : ఓపెన్ టు స్కై, పడమర : ఓపెన్ టు స్కై, ఉత్తరం : ఫ్లాట్ నెం.101 నుండి 104కు మధ్య గల డక్ట్.

రిజర్వు ధర : రూ.20,36,000/- ధరావత్తు : రూ.2,03,600/- బిడ్ పెంపుదల : రూ.25,000/-
ఇ-వేలం తేదీ : 12-11-2025 సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు
ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: తేది:13-10-2025 నుండి 11-11-2025 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు
1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-noticesలో ఏర్పాటుచేసిన లింకును రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇఎమ్‌డి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ M/s. PSB Alliance & M/s. Baanknet యొక్క ఇ-వేలం పోర్టల్ : https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.comను సంప్రదించండి.
2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.
గమనిక : ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు PSB Alliance నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి మొత్తం PSB Alliance బ్యాంక్ అకౌంట్‌లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరిచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు, కావున బిడ్డర్లు చివరి నిముషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డిను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలని సూచించటమైనది.
గమనిక -2 : ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 194-1A ప్రకారం అమ్మకంలో భాగంగా అమ్మకం విలువ రూ.50,00,000/- (యాభై లక్షల రూపాయలు) మరియు అంతకంటే ఎక్కువ ఉన్నచో సదరు మొత్తముపై TDS @ 1% వర్తిస్తుంది. కావున సఫలీకృత బిడ్డరు/కొనుగోలుదారు గవర్నమెంట్ గైడ్‌లైన్స్ ధర లేదా అమ్మకం ధరలో ఏది ఎక్కువైతే దానిలో 1% TDS ను తగ్గించుకొని సదరు మొత్తమును ఆదాయపు పన్ను డిపార్ట్‌మెంట్ యొక్క ఫారం నెం.16-బి నందు జమచేయవలెను మరియు సదరు ఒరిజినల్ TDS సర్టిఫికెట్‌ను బ్యాంకు వారికి సమర్పించవలెను.(వ్యవసాయ భూమి కాకుండా కేవలం స్థిరాస్తికి మాత్రమే వర్తించును).
తేది:08-10-2025, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ బి. వరప్రసాద్ (చీఫ్ మేనేజర్), మొబైల్ నెం.77028 77188, ఇ-మెయిల్ ఐడి: sbi.10077@sbi.co.in, ఆస్తి తనిఖీ కొరకు : 8330952080

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6)కు 9(1) నిబంధనలతో చదువబడు (సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తుల అమ్మకము) SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు నిర్మాణాత్మక స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖాపెట్టిన ఆస్తి/ఆస్తుల ఈ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలాగే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతి పై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

1 ఋణగ్రహీత: శ్రీ తురగ జితేందర్ అచ్యుత భార్గవ్, తండ్రి : శ్రీ తురగ శ్రీ రామచంద్ర మూర్తి, డి.నెం.1-429, 1వ వీధి, సోమని వారి తోట, బొమ్మూరు, రాజమహేంద్రవరం రూరల్, తూర్పుగోదావరి జిల్లా – 533124. వేరొక చిరునామా: శ్రీ తురగ జితేందర్ అచ్యుత భార్గవ్, తండ్రి : శ్రీ తురగ శ్రీ రామచంద్ర మూర్తి, డి.నెం. 1-569/16, ఫ్లాట్ నెం.304, రెండవ అంతస్తు, ఎస్‌విఆర్ బైర్సన్, బృందావన్ అపార్ట్‌మెంట్, ఎమ్‌ఎస్‌ఆర్ కాలేజ్ దగ్గర, అనపర్తి, తూర్పుగోదావరి జిల్లా – 533341. డిమాండ్ నోటీసు తేది: 16-10-2023
బకాయి మొత్తం : తేది.15-10-2023 నాటికి రూ.32,20,945/- + తేది.16.10.2023 నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి.
ప్రస్తుత బకాయి మొత్తం: తేది.09-10-2025 నాటికి రూ.42,91,454/- + భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి. (ముందస్తు జమలు మినహాయించిన తరువాత).

షెడ్యూలు ఆస్తి వివరములు:
రిజిష్టర్డు సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.3524/2025, తేది.01.09.2022 ప్రకారం శ్రీ తురగ జితేందర్ అచ్యుత భార్గవ్, తండ్రి. శ్రీ తురగ శ్రీ రామచంద్ర మూర్తి గారి పేరున గల ఆస్తి: షెడ్యూలు – "ఎ": తూర్పుగోదావరి జిల్లా, అనపర్తి సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్, అనపర్తి గ్రామ పంచాయితీ, అనపర్తి మండలం, అనపర్తి గ్రామం వద్ద సమీప డి.నెం.2-352, ఆర్.ఎస్.నెం. 276/2 లోని ఎ.22.2/9 సెంట్లు లేదా 1075.55 చ॥గ॥ల మొత్తం స్థల విస్తీర్ణంలో 1/31వ వంతు 34.69 చ॥గ॥లు లేదా 29.14 చ॥మీ॥ల అవిభాజ్యపు ఉమ్మడి వాటా విస్తీర్ణంలో, ఉత్తరం వైపున ఎ.0.79 సెంట్లు, పడమర వైపున ఎ.1.58 సెంట్లు, ఎ.1.56 సెంట్లు విస్తీర్ణంలో గల యావత్తు ఆస్తి. హద్దులు: తూర్పు : చిన్నం వెంకట రామారెడ్డి గారి స్థలం – 68".00", దక్షిణం: చిన్నం వెంకట రామారెడ్డి గారి స్థలం – 110"-00", పడమర : రైల్వే పై ఓవర్ బ్రిడ్జ్ కొరకు విడిచిపెట్టిన 30 అ॥ల దారి కొంతమేర మరియు సంకా అప్రిత మరియు ఇతరుల స్థలం కొంతమేర, ఉత్తరం : అదిరెడ్డి గారి స్థలం (తేతలి కొండ బాబు) – 110"-00".
పైన తెలిపిన హద్దులలోని విస్తీర్ణం 1075 చ॥గ॥లు లేదా 899.26 చ॥మీ॥ల స్థలం దీనిలో 1/31వ వంతు అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా 34.69 చ॥గ॥లు లేదా 29.14 చ॥మీ॥ల స్థలం అన్నీ ఈజిమెంటరీ హక్కులు, నీటి సౌకర్యాలు మొ॥ వాటితో కలదు.
షెడ్యూలు "బి": ఎస్‌విఆర్ చిన్నం బృందావన్ అను పేరు గల నివాస అపార్ట్‌మెంట్ రెండవ అంతస్తు నందు 1030 చ॥అ॥లు ప్లింత్ ఏరియా + 100 చ॥అ॥ల పార్కింగ్ ఏరియా, మొత్తం 1130 చ॥అ॥లు (స్టిల్ట్ + జి + 4) కామన్ ఏరియా మరియు బాల్కానీలు మరియు కార్ పార్కింగ్‌తో సహా గల (రెండు బెడ్ రూమ్) ఫ్లాట్ నెం.304. ఫ్లాట్‌కు హద్దులు : తూర్పు : ఓపెన్ టు స్కై, దక్షిణం : ఓపెన్ టు స్కై, పడమర : ఓపెన్ టు స్కై, ఉత్తరం : కామన్ కారిడార్. స్టిల్ట్ ఫ్లోర్ నందు గల కార్ పార్కింగ్ ఏరియాకు హద్దులు : తూర్పు : వెంకట రామారెడ్డి గారి స్థలం, దక్షిణం : చిన్నం వెంకట రామారెడ్డి గారి స్థలం, పడమర : సంకా అప్రిత మరియు ఇతరుల స్థలం, ఉత్తరం : తేతలి ఆది రెడ్డి (తేతలి కొండబాబు) గారి స్థలం.
రిజర్వు ధర : రూ.20,50,000/- ధరావత్తు : రూ.2,05,000/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

2 ఋణగ్రహీత: శ్రీ గండి శ్రీనివాస కళ్యాణ్, తండ్రి : శ్రీ గండి సతులుదు, డి.నెం. 42-14-16/17, వల్లభ వీధి, కొత్తపేట, మున్సిపల్ స్టేడియం వెనుక వైపు, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ – 533101. డిమాండ్ నోటీసు తేది: 03-07-2023
బకాయి మొత్తం : తేది.30-06-2023 నాటికి రూ.27,50,303/- + తేది.01.07.2023 నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి.
ప్రస్తుత బకాయి మొత్తం: తేది.09-10-2025 నాటికి రూ.39,63,513/- + భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి. (ముందస్తు జమలు మినహాయించిన తరువాత).

షెడ్యూలు ఆస్తి వివరములు:
రిజిష్టర్డు సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.6297/2020, తేది.01.12.2020 ప్రకారం శ్రీ గండి శ్రీనివాస కళ్యాణ్, తండ్రి : శ్రీ గండి సతులుదు గారి పేరున గల ఆస్తి : డాక్యుమెంట్ ప్రకారం గల షెడ్యూలు : షెడ్యూలు – "ఎ": తూర్పుగోదావరి జిల్లా, కడియంగొయ్యి సబ్ రిజిష్టర్ ఆఫీస్, రాజమహేంద్రవరం రూరల్ మండలం, కొలమూరు గ్రామ పంచాయితీ, కొలమూరు గ్రామం, ఆర్.ఎస్.నెం.409/1ఎ లోని ఎ.0.07 సెంట్లు విస్తీర్ణం గల భూమి, ఆర్.ఎస్.నెం.410/ఎలోని ఎ.0.36 సెంట్లు విస్తీర్ణం గల భూమి, ఆర్.ఎస్.నెం.411/1 లోని ఎ.0.51 సెంట్లు విస్తీర్ణం గల భూమి, ఆర్.ఎస్.నెం.411/2 లోని ఎ.2.39 సెంట్లు విస్తీర్ణం గల భూమి, ఆర్.ఎస్.నెం. 411/3 లోని ఎ.1.35 సెంట్లు విస్తీర్ణం గల భూమి, ఆర్.ఎస్.నెం. 411/4 లోని ఎ.1.15 సెంట్లు విస్తీర్ణం గల భూమి, ఆర్.ఎస్.నెం.411/5 లోని ఎ.0.89 సెంట్లు విస్తీర్ణం గల భూమి, ఆర్.ఎస్.నెం. 412 లోని ఎ.14.19 సెంట్లు విస్తీర్ణం గల భూమి, మొత్తం ఎ.20.91 సెంట్లు విస్తీర్ణం గల భూమి కొలమూరు గ్రామ పంచాయితీ ద్వారా ఆమోదం పొంది తేది.30.06.1982, పి.ఆర్.నెం.36 ప్రకారం "అమ్మిరెడ్డి లక్ష్మణ రెడ్డి కాలనీ" అను పేరుతో ఇంటి ప్లాట్లుగా విభజించబడినది లే అవుట్ ప్లాన్ ప్లాట్ నెం.128 లోని 490 చ॥గ॥ల స్థలం, దీనిలో పడమర వైపు 213.33 చ॥గ॥లు లేదా 178.365 చ॥మీ॥ల స్థలం. హద్దులు మరియు కొలతలు : తూర్పు : ఇదే ప్లాట్ నెంబర్‌లోని కరుటూరి నాగేంద్రకుమార్ గారికి చెందిన స్థలం – 64.00 అ॥లు., దక్షిణం: ఇవటాల రాజు గారికి చెందిన ఇదే ప్లాట్ నెంబర్‌లో గల బ్రాస్ స్థలం – 30.00 అ॥లు., పడమర : లే అవుట్ ప్లాన్ ప్లాట్ నెం.126 & 127 స్థలం – 64.00 అ॥లు., ఉత్తరం : లే అవుట్ ప్లాన్ ప్రకారం గల 30 అ॥ల వెడల్పు రోడ్డు – 30.00 అ॥లు.,
పైన తెలిపిన హద్దులలోని విస్తీర్ణం 213.33 చ॥గ॥లు లేదా 178.365 చ॥మీ॥ల స్థలం దీనిలో 1/6వ వంతు అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా 35.55 చ॥గ॥లు లేదా 29.72 చ॥మీ॥ల స్థలం అన్నీ ఈజిమెంటరీ హక్కులు మొ॥ వాటితో కలదు.
షెడ్యూలు "బి": (స్టిల్ట్ + క్రింది + మొదటి + రెండవ అంతస్తులు) : పైన తెలిపిన "షెడ్యూలు-ఎ" ఆస్తిలో నిర్మించిన "సాయి సునీల రెసిడెన్సీ" (స్టిల్ట్ + క్రింది + మొదటి + రెండు పై అంతస్తులు) అను పేరు గల నివాస అపార్ట్‌మెంట్, దీనిలో రెండవ అంతస్తు నందు 1150 చ॥అ॥ల ప్లింత్ ఏరియాతో (కామన్ ఏరియాలు & కార్ పార్కింగ్‌తో సహా) ఉత్తరం వైపు గల రెండు బిహెచ్‌కె ఫ్లాట్ నెం.ఎస్-2 (ఉత్తరం వైపు ఫ్లాట్) యావత్తు ఆస్తి. హద్దులు : తూర్పు : ఓపెన్ టు స్కై, దక్షిణం : ప్రవేశం, కామన్ కారిడార్, మెట్లు & లిఫ్ట్, పడమర : ఓపెన్ టు స్కై, ఉత్తరం : ఓపెన్ టు స్కై.
రిజర్వు ధర : రూ.25,08,000/- ధరావత్తు : రూ.2,50,800/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఇ-వేలం తేదీ : 29-10-2025 సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు
ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: తేది:13-10-2025 నుండి 28-10-2025 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు
1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-noticesలో ఏర్పాటుచేసిన లింకును రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇఎమ్‌డి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ M/s. PSB Alliance & M/s. Baanknet యొక్క ఇ-వేలం పోర్టల్ : https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.comను సంప్రదించండి.
2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.
గమనిక -1: ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు PSB Alliance నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి మొత్తం PSB Alliance బ్యాంక్ అకౌంట్‌లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరిచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు, కావున బిడ్డర్లు చివరి నిముషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డిను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలని సూచించటమైనది.
గమనిక -2 : ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 194-1A ప్రకారం అమ్మకంలో భాగంగా అమ్మకం విలువ రూ.50,00,000/- (యాభై లక్షల రూపాయలు) మరియు అంతకంటే ఎక్కువ ఉన్నచో సదరు మొత్తముపై TDS @ 1% వర్తిస్తుంది. కావున సఫలీకృత బిడ్డరు/కొనుగోలుదారు గవర్నమెంట్ గైడ్‌లైన్స్ ధర లేదా అమ్మకం ధరలో ఏది ఎక్కువైతే దానిలో 1% TDS ను తగ్గించుకొని సదరు మొత్తమును ఆదాయపు పన్ను డిపార్ట్‌మెంట్ యొక్క ఫారం నెం.16-బి నందు జమచేయవలెను మరియు సదరు ఒరిజినల్ TDS సర్టిఫికెట్‌ను బ్యాంకు వారికి సమర్పించవలెను.(వ్యవసాయ భూమి కాకుండా కేవలం స్థిరాస్తికి మాత్రమే వర్తించును).
తేది:09-10-2025, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ వై. కిరణ్ చంద్ (చీఫ్ మేనేజర్) మొబైల్ నెం.91609 49910, ఇ-మెయిల్ ఐడి: sbi.10077@sbi.co.in, ఆస్తి తనిఖీ కొరకు : 9866027578.

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6)కు 9(1) నిబంధనలతో చదువబడు (సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తుల అమ్మకము) SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు నిర్మాణాత్మక స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖాపెట్టిన ఆస్తి/ఆస్తుల ఈ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలాగే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతి పై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీత(లు): మెస్సర్స్ కార్తికేయ బిల్డింగ్ మెటీరియల్స్, ప్రొప్రయిటర్ : శ్రీ మద్దిపట్ల శ్రీనివాస్, తండ్రి : శ్రీ ఆదినారాయణ మద్దిపట్ల, డి.నెం.6-2-12, దుద్దుపూడి వారి వీధి, కొవ్వూరు, కొవ్వూరు మండలం, తూర్పు గోదావరి జిల్లా-534350. శ్రీ మద్దిపట్ల శ్రీనివాస్, తండ్రి : శ్రీ ఆదినారాయణ మద్దిపట్ల, డి.నెం.6-2-12, దుద్దుపూడి వారి వీధి, కొవ్వూరు, కొవ్వూరు మండలం, తూర్పు గోదావరి జిల్లా-534350. డిమాండ్ నోటీసు తేది: 10-06-2022
డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం : తేది.10.06.2022 నాటికి రూ.76,57,342/- + తేది.11.06.2022 నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి.
ప్రస్తుత బకాయి మొత్తం: తేది.30-09-2025 నాటికి రూ.1.16 కోట్లు + భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి. (ముందస్తు జమలు మినహాయించిన తరువాత).

షెడ్యూల్ ఆస్తుల వివరములు:
ఐటమ్ నెం.1 (ఆస్తి ఐడి:SBIN37660880841): తూర్పు గోదావరి జిల్లా, కొవ్వూరు మండలం, కొవ్వూరు మున్సిపల్ ఏరియా, కొవ్వూరు ఎస్ఆర్‌ఓ, డి.నెం.6-2-9 లోని 6వ వార్డు వద్ద 300 చ॥గ॥ల విస్తీర్ణం గల నివాస భూమి మరియు అందు నిర్మించిన టైల్ రూఫ్డ్ భవనం యావత్తు ఆస్తి శ్రీ మద్దిపట్ల శ్రీనివాస్ గారి పేరున కలదు. (రిజిష్టర్డు గిఫ్ట్ సెటిల్‌మెంట్ డీడ్ డాక్యుమెంట్ నెం.4040/2005, తేది.19-12-2005 ప్రకారం) : హద్దులు: తూర్పు: శ్రీ డి. రామారావు గారికి చెందిన ఆస్తి, పడమర : వీధి, దక్షిణం : కామన్ ఏరియా, ఉత్తరం: డి. శ్రీరాములు మరియు మొ॥ వారికి చెందిన ఇల్లు.
రిజర్వు ధర : రూ.60,00,000/- ధరావత్తు : రూ.6,00,000/- బిడ్ పెంపుదల : రూ.10,000/-
ఐటమ్ నెం.2 (ఆస్తి ఐడి:SBIN37333585657): తూర్పు గోదావరి జిల్లా, కొవ్వూరు మండలం, కొవ్వూరు మున్సిపల్ ఏరియా, కొవ్వూరు ఎస్ఆర్‌ఓ, ఆర్.ఎస్.నెం.648/2బి లోని డి.నెం.6-2-12 లోని 6వ వార్డు వద్ద 300 చ॥గ॥లు (డాక్యుమెంట్ ప్రకారం) మరియు వాస్తవంగా 282.60 చ॥గ॥ల విస్తీర్ణం గల నివాస ఖాళీ స్థలం యావత్తు ఆస్తి శ్రీ మద్దిపట్ల శ్రీనివాస్ గారి పేరున కలదు. (రిజిష్టర్డు గిఫ్ట్ సెటిల్‌మెంట్ డీడ్ డాక్యుమెంట్ నెం.4040/2005, తేది.19-12-2005 ప్రకారం) : హద్దులు: తూర్పు: కంకిపాటి భాస్కరరావు గారికి చెందిన ఇంటి ఆస్తి, పడమర: డి.రామారావు గారికి చెందిన ఖాళీ స్థలం, దక్షిణం: శ్రీ డి.రామారావు గారి గారికి చెందిన ఆస్తి, ఉత్తరం: పాకాల దిబ్బ కొంతమేర మరియు రోడ్డు కొంతమేర.
రిజర్వు ధర : రూ.40,00,000/- ధరావత్తు : రూ.4,00,000/- బిడ్ పెంపుదల : రూ.10,000/-
ఇ-వేలం తేదీ : 29-10-2025 సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు
ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: తేది:13-10-2025 నుండి 28-10-2025 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు
1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-noticesలో ఏర్పాటుచేసిన లింకును రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇఎమ్‌డి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ M/s. PSB Alliance & M/s. Baanknet యొక్క ఇ-వేలం పోర్టల్ : https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.comను సంప్రదించండి.
2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.
గమనిక : ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు PSB Alliance నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి మొత్తం PSB Alliance బ్యాంక్ అకౌంట్‌లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరిచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు, కావున బిడ్డర్లు చివరి నిముషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డిను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలని సూచించటమైనది.
గమనిక -2: ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 194-1A ప్రకారం అమ్మకంలో భాగంగా అమ్మకం విలువ రూ.50,00,000/- (యాభై లక్షల రూపాయలు) మరియు అంతకంటే ఎక్కువ ఉన్నచో సదరు మొత్తముపై TDS @ 1% వర్తిస్తుంది. కావున సఫలీకృత బిడ్డరు/కొనుగోలుదారు గవర్నమెంట్ గైడ్‌లైన్స్ ధర లేదా అమ్మకం ధరలో ఏది ఎక్కువైతే దానిలో 1% TDS ను తగ్గించుకొని సదరు మొత్తమును ఆదాయపు పన్ను డిపార్ట్‌మెంట్ యొక్క ఫారం నెం.16-బి నందు జమచేయవలెను మరియు సదరు ఒరిజినల్ TDS సర్టిఫికెట్‌ను బ్యాంకు వారికి సమర్పించవలెను.(వ్యవసాయ భూమి కాకుండా కేవలం స్థిరాస్తికి మాత్రమే వర్తించును).
తేది:07-10-2025, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా